
# జనవాహిని



ప్రచురణ :తెలంగాణ, సంపుటి-08 సంచిక :103 శుక్రవారం , 15 , ఫిబ్రవరి, 2024 పేజీలు : 8 వెల : 2/-


## సందేశ్‌ఖలీ అల్లర్లకు ఆర్ఎస్ఎస్ కారణం

**సందేశ్‌ఖలీపై టీఎంసీ చీఫ్, సీఎం మమతా బెనర్జీ**



సందేశ్‌ఖలీపై టీఎంసీ చీఫ్, సీఎం మమతా బెనర్జీ స్పందించారు. ఆ ప్రాంతంలో అశాంతికి ఆర్ఎస్ఎస్ కారణమని దుయ్యబట్టారు. బీజేపీ లక్ష్యం కేవలం టీఎంసీ లీడర్లే అని అన్నారు. ఈ కేసులో నిందితులుగా తేలితే తమ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని చెప్పారు. నేను ఎవరికీ అన్యాయం జరగనివ్వనని ఆమె అన్నారు.

## ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ

## జమ్మూ కాశ్మీర్ లోనూ చేజారిన మిత్రపక్షం!!

## ఇది ప్రజాప్రభుత్వం..



ప్రజలకు సేవచేయడమే మా లక్ష్యం

తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయి

అసమానతలు తొలగించేదుకు బడ్జెట్ ద్వారా కృషి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణలో ఆర్థిక, సామాజిక అసమానతలు ఉన్నాయ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

పెద్దలకు నమస్కారాలు, పిల్లలకు ప్రేమాభినందనలు
రాయ్‌బరేలీతో మా కుటుంబ బంధాన్ని మాటల్లో చెప్పలేను
మీరంతా నన్ను మీ మనిషిగా అక్కున చేర్చుకున్నారు
రాయబరేలీ వాసులకు సోనియా గాంధీ లేఖ

## వేరుశనగ రైతుల సమస్యను తక్షణమే పరిష్కరించాలి

**కనీస మద్దతు ధర కల్పించాలి: ఎమ్మెల్సీ కవిత**

వేరుశనగ రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ఆ పంటకు కనీస మద్ధతు ధర కల్పించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. గురువారం కౌన్సిల్‌లో ఈ అంశాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రత్యేకంగా ప్రస్తావించారు. సీఎం సొంత జిల్లా అయిన ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఉన్న జడ్చర్ల, అచ్చంపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్ వ్యవసాయ మార్కెట్లలో వేరశనగ రైతులు తీవ్ర ఆందోళన చేస్తున్నారని తెలిపారు. ఆ పంటకు క్వింటాలుకు రూ.6377 కనీస మద్ధతు ధర ఉండగా..వ్యాపారస్తులు సిండికేట్ అయ్యి రూ.5 వేలలోపు కొనుగోలు చేస్తున్నారని సభ దృష్టికి తీసుకొచ్చారు.

## విద్యావ్యవస్థకు కొత్త రూపురేఖలు

# తీసుకొస్తాం



త్వరలోనే గ్రూప్-1 పరీక్ష

యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీ

పదేళ్లు నిరుద్యోగుల పట్ల బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడి

గురుకుల ఉపాధ్యాయ నియామక పత్రాల అందజేత

త్వరలోనే గ్రూప్-1 పరీక్షను నిర్వహించబోతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినిరుద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గురుకుల ఉపాధ్యాయ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

## మేడారం జాతరకు పకడ్బందీ ఏర్పాట్లు

అన్ని విధాల ఏర్పాట్లు చేసిన అధికారులు

ప్లాస్టిక్ రహితంగా జాతర నిర్వహించాలి

మంత్రి దనసరి అనసూయ సీతక్క వెల్లడి

వన దేవతలను దర్శించుకున్న మంత్రి సీతక్క

పాల్గొన్న మేడారం ట్రస్ట్ బోర్డు నూతన కమిటీ

మేడారం ట్రస్ట్ బోర్డు కమిటీ ప్రమాణస్వీకారం



## మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

అధునాతన సౌకర్యాలతో నూతన భవనంలో భరోసా కేంద్రం ఏర్పాటు

రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖామాత్యులు మంత్రి సి. దామోదర రాజనర్సింహ





## మెడమీద తలకాయ ఉన్నోడు బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోరు

బీఆర్ఎస్ మునిగిపోయే నావ

దేశవ్యాప్తంగా బీజేపీకి 400 సీట్లు రాబోతున్నయ్

తెలంగాణలో ఒక్క సీటు కూడా రాని బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకోవాల్సిన ఖర్మ మాకేంది?

బీఆర్ఎస్ సీనియర్లు బీజేపీలో చేరబోతున్నారనే సమాచారంతో కేసీఆర్ పొత్తు డ్రామాలాడుతున్నరు

కాంగ్రెస్, బీఆర్ఎస్ బహిరంగ మిత్రులు

## మహిళల మరియు బాలల సహాయ నూతన భరోసా సెంటర్ ప్రారంభం



వివరాలు 2లో..



# మహిళల మరియు బాలల సహాయ నూతన భరోసా సెంటర్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి

**మహిళలకు మరియు బాలల సహాయం కోసం భరోసా సెంటర్**

**బాధిత మహిళలకు ఆత్మస్థైర్యాన్ని పెంచి మెరుగైన జీవనానికి భరోసా**













వేధింపులకు గురైన మహిళలకు,బాలలకు మెడికల్,న్యాయ సలహా,కౌన్సిలింగ్,సైకాలజికల్ సపోర్ట్,వంటి అన్ని సౌకర్యాలు ఒకే గొడుగు క్రింద అందించేందుకే భరోసా సెంటర్స్,భరోసా కేంద్రాలతో బాధితులకు తక్షణ సహాయం,మహిళలు,బాలల భద్రత మన అందరి బాధ్యత,మెదక్ జిల్లా మెదక్ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం నాడు దామోదర రాజనర్సింహా తెలంగాణా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మరియు కుటుంభ సంక్షేమం ,సైన్స్ మరియు టెక్నాలజీ శాఖా,మంత్రి .మైనంపల్లి రోహిత్ మెదక్ ఎంఎల్ఏ రేమా రాజేశ్వరి డి.ఐ.జి ఉమెన్ సేఫ్టీ వింగ్, జిల్లా ఎస్.పి డా.బి.బాలస్వామి ఐ.పి.ఎస్ గార్ల చేతుల మీదుగా గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ (గ్లాండ్ %--% ఫోజస్ ఫౌండేషన్) వారి సౌజన్యంతో నూతనగా నిర్మించిన భరోసా కేంద్రం, మహిళ మరియు బాలల సహాయ భరోసా సెంటర్ ను ప్రారంబించడం జరిగింది.

ఈ భరోసా కేంద్రం మెదక్ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలో 22.08.2022 లో 20 గుంటల విస్తీర్ణంలో గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ (గ్లాండ్ %--% ఫోజస్ ఫౌండేషన్) వారి సౌజన్యంతో 3 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం ప్రారంభం అయి ఈ రోజు ప్రారంబించడం జరిగింది.

ఈ సందర్భంగా దామోదర రాజనర్సింహా తెలంగాణా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మరియు కుటుంభ సంక్షేమం ,సైన్స్ మరియు టెక్నాలజీ శాఖా మంత్రి మాట్లాడుతూ....రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉమెన్ సేఫ్టీవింగ్ పర్యవేక్షణలో మెదక్ జిల్లా యందు షీ టీమ్స్ విజయవంతంగా పనిచేస్తున్నాయి. ప్రైవేట్ లేదా పబ్లిక్ ప్రదేశాలలో ఎలాంటి వేధింపులకు గురైన మహిళలకు,బాలలకు మెడికల్,న్యాయ సలహా,కౌన్సిలింగ్,సైకాలజికల్ సపోర్ట్ వంటి అన్ని సౌకర్యాలు ఒకే గొడుగు క్రింద అందించేందుకే భరోసా సెంటర్స్ ను ఏర్పాటు చేయడం జరుగింది. పిల్లలకు,మహిళలకు,పూర్తిగా సహాయం అందించేందుకు బరోసా కేంద్రాలు పని చేస్తాయని అన్నారు. పోక్సో కేసులలో కేసు నమోదు అయిన తరువాత విచారణ అనంతరం కోర్ట్ లో చార్జిషీట్ ఫైల్ వేయడం జరుగుతుంది అని ఆ మధ్యలో బాధితులకు అన్ని రకాల కావాల్సిన సపోర్ట్ ఈ భరోసా కేంద్రం ద్వారా అందించడం జరుగుతుంది కేసులు నమోదు చేయడం మాత్రమే కాకుండా కోర్టు తీర్పు వచ్చే వరకు పర్యవేక్షించడం జరుగుతుందని అన్నారు. మైనర్ బాలికతో అసభ్యంగా ప్రవర్తిస్తే పోక్సో చట్టం కింద నేరమనే విషయం అందరికి తెలియాలని అన్నారు. భరోసా కేంద్రాలు బాధిత మహిళలకు సత్వర న్యాయం, వైద్యం,పరిహారం అందించేందుకు కృషి చేస్తాయని వివరించారు.

భరోసా కేంద్రాలు మోసపోయిన బాధితులు మళ్లీ వంచనకు గురికాకుండా చూడటం, వారికి తిరిగి స్వేచ్ఛ జీవితాన్ని కల్పించడంలో భరోసా కేంద్రాలు కీలకంగా పనిచేస్తున్నాయని ప్రస్తుతం ఫోక్సో మరియు క్రైమ్ ఎగైనెస్ట్ ఉమెన్ కు సంబంధించిన కేసులలో సత్వర న్యాయం చేయుట కొరకు భరోసా సెంటర్ కి బదిలీ చేయడం వలన మెడికల్ ఎగ్జామినేషన్, బాధితురాలి వాంగ్మూలం నమోదు, బాధితురాలికి మానసిక దృఢత్వానికి కౌన్సిలింగ్ ఇప్పించడం,తమ స్టేట్మెంట్ ను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నమోదు చేయడం, బాధితురాలికి షెల్టర్ ఇవ్వటం వంటివి కల్పిస్తున్నామని అన్నారు. తద్వారా బాధితురాలు పోలీస్ స్టేషనులకు పదే పదే తిరగాల్సిన అవసరం ఉండదని వారు కూడా తమకు భరోసా కల్పించే అధికారులతో మనసు విప్పి జరిగిన అన్యాయాన్ని వివరించవచ్చని తమకు ఎదురైన సమస్యను ఫిర్యాదు చేయదానికి భయపదవలసిన అవసరం లేదని అటువంటి వారికి అండగా నిలిచేదే భరోసా కేంద్రం అన్నారు. భరోసా కేంద్రంలో పోక్సో లైంగిక నేరాల, రేప్ కేసులతో సంబంధిత బాధితులకు భరోసా కల్పిస్తుంది. భరోసా తక్షణ వైద్య సహాయం అందిస్తుంది. ఎఫ్ ఐ ఆర్, నమోదు దశ నుండి, కోర్టులో తుది పరిష్కారానికి సంబంధించిన ప్రతి కేసుల్లో భరోసా చట్టప్రకారం సహాయాన్ని అందిస్తుంది.బాధితులను భరోసా సి.డబ్ల్యు.సి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరపరచడం జరుగుతుంది .బాధిత అమ్మాయి/ మహిళల వివరాలను గోప్యంగా ఉంచుతుంది. భరోసా సెంటర్ నందు బాధితుల యొక్క 161 సి ఆర్. పి. సి స్టేట్మెంట్ రికార్డ్ చేయబడును.సంబంధించిన బాధితులకు ఏమైనా మానసిక సమస్యలు ఉన్నట్లయితే, బాధితులను మానసిక రోగి చికిత్స /మనస్తత్వవేత్త (నిపుణుల) వద్దకు పంపడం జరుగుతుంది బాధితురాలికి తాత్కాలికంగా మరియు అత్యవసర ఆశ్రయం అవసరమైతే సఖి కేంద్రానికి పంపివ్వడం జరుగుతుంది. భరోసా సెంటర్లో యుక్త వయసులో ఉన్న బాలికలు, అబ్బాయిలతో పాటు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది .బాధితులకు కౌన్సిలింగ్ మరియు బాధితుల యోగక్షేమాలు తెలుసుకోవడానికి భరోసా సెంటర్ వారి యొక్క గ్రామాలకు వెళ్లడం జరుగుతుందని అన్నారు. ఆపదలో ఉన్న మహిళలు, అత్యాచారానికి గురైనవారు..చిన్నారులకు భరోసా కేంద్రం ద్వారా సరైయిన సమయంలో రక్షణ, వైద్య, న్యాయ సహాయం అందిస్తూ, నిందితులకు కోర్టులో శిక్ష పడే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, ముఖ్యంగా బాధిత మహిళలకు ఆత్మస్థైర్యాన్ని పెంచి మెరుగైన జీవనానికి భరోసా కల్పించేలా అన్నీ చర్యలు తీసుకుంటున్నామని లైగింక దాడులకు గురైన బాధితులకు పోలీసుల నుండి పూర్తి సహయ సహకారాన్ని అందజేయడం జరుగుతుందని ఎలాంటి సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకరావాలని అన్నారు.

ఈ భరోసా సెంటర్లో సెంటర్ కో-ఆర్డినేటర్, మరియు సైకాలజిస్ట్, సపోర్ట్ పర్సన్ ,లీగల్ సపోర్ట్ ఆఫీసర్, మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఏ.ఎన్.ఎం) ,డాటా ఎంట్రీ ఆపరేటర్, మరియు అకౌంటెంట్, రిసెప్షనిస్టులతో భరోసా సెంటర్లో సేవలు అందించడం జరుగుతుంది. అలాగే మహిళల రక్షణ గురించి మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో "భరోసా" కేంద్రం మహిళలకు అండగా భరోసా కేంద్రం పనిచేయునుందని లీగల్ సపోర్ట్ ఆఫీసర్, భరోసా సెంటర్ సిబ్బంది మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల సహాయంతో బాధితులకు త్వరగా శిక్షలు మరియు న్యాయం కోసం చాలా కేసుల విచారణలు కోర్టులో జరుగుతున్నాయి.

## భరోసా సెంటర్లో మహిళలకు అందించే సేవలు

భరోసా సెంటర్ 24 గంటలు సేవలను అందిస్తుంది.భరోసా కేంద్రంలో పోక్సో లైంగిక నేరాల, రేప్ కేసులతో సంబంధిత బాధితులకు భరోసా కల్పిస్తుంది.భరోసా తక్షణ వైద్య సహాయం అందిస్తుంది. ఎఫ్ ఐ ఆర్ నమోదు దశ నుండి, కోర్టులో తుది పరిష్కారానికి సంబంధించిన ప్రతి కేసుల్లో భరోసా చట్ట ప్రకారం సహాయాన్ని అందిస్తుంది. బాధితులను భరోసా సి.డబ్ల్యు.సి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు హాజరపరచడం జరుగుతుంది. బాధిత అమ్మాయి/ మహిళల వివరాలను గోప్యంగా ఉంచుతుంది. భరోసా సెంటర్ నందు బాధితుల యొక్క161 సి ఆర్. పి. సి స్టేట్మెంట్ రికార్డ్ చేయబడును. సంబంధించిన బాధితులకు ఏమైనా మానసిక సమస్యలు ఉన్నట్లయితే, బాధితులను మానసిక రోగి చికిత్స /మనస్తత్వవేత్త (నిపుణుల) వద్దకు పంపడం జరుగుతుంది . బాధితురాలికి తాత్కాలికంగా మరియు అత్యవసర ఆశ్రయం అవసరమైతే సఖి కేంద్రానికి పంపివ్వడం జరుగుతుంది. భరోసా సెంటర్లో యుక్త వయసులో ఉన్న బాలికలు, అబ్బాయిలతో పాటు తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుంది .

బాధితులకు కౌన్సిలింగ్ మరియు బాధితుల యోగక్షేమాలుెలుసుకోవడానికి భరోసా సెంటర్ వారి యొక్క గ్రామాలకు వెళ్లడం జరుగుతుంది.ఇప్పటివరకు భరోసా సెంటర్ ద్వారా అందించిన సేవలు మెదక్ జిల్లాలో 07.08.2022 లో భరోసా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అప్పటి నుండి ఇప్పటి వరకు 116 కేసులు నమోదు చేయబడ్డాయి. అందులో పోక్సో కేసులు 81,రేప్ కేసులు 11,కిడ్నాప్/మిస్సింగ్ 23, ఇతరములు 01 ఇప్పటివరకు 100 మంది ఇళ్లను సందర్శించి వారికి భరోసా కల్పించడం జరిగింది.భరోసా సెంటర్ యొక్క ఉపయోగం పై గ్రామాల్లో,కాలేజీల్లో,స్కూల్ లలో అనేక అవగాహన కార్యాక్రమాలు నిర్వహిస్తున్నాం. బాదితులకు ఇప్పటివరకు 27 లక్షల ,74 వేల ,500 రూపాయలు /- అందించడం జరిగింది.

మొదటిపేజీ తరువాయి

# విద్యావ్యవస్థకు కొత్త రూపురేఖలు తీసుకొస్తాం

త్వరలోనే గ్రూప్-1 పరీక్షను నిర్వహించబోతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డినిరుద్యోగులకు గుడ్‌న్యూస్ చెప్పారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో గురుకుల ఉపాధ్యాయ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగ నియామకాల విషయంలో పదేళ్లు బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వహించిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఇప్పుడు వాళ్ల ఉద్యోగాలు ఊడగొట్టగానే నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. 30 లక్షల మంది నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం నియామకాలు చేపడుతున్నట్లు తెలిపారు. యూపీఎస్సీ తరహాలో టీఎస్‌పీఎస్సీలో కూడా నియామకాలు చేపట్టాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుంటే.. మామా అల్లుళ్లు (కేసీఆర్, హరీశ్‌రావు) మమ్మల్ని తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారని చెప్పుకొచ్చారు. నువ్వు రాజీనామా చెయ్ తాను చేసి చూపిస్తానంటూ హరీశ్‌రావు అంటున్నారన్నారు. హరీష్ రావును చూస్తుంటే మరో ఔరంగజేబులా కనిపిస్తున్నారని.. అధికారం కోసం సొంత వాళ్లపైనే కర్కశంగా ప్రవర్తించిన చరిత్ర ఔరంగజేబుదని గుర్తుచేశారు. పదేళ్లు మంత్రిగా ఉండి హరీశ్‌రావు ఏం చేశారు? అని సీఎం నిలదీశారు. మేడిగడ్డపై చర్చకు అసెంబ్లీకి రమ్మంటే రాకుండా బీఆర్ఎస్ నేతలు పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఏం ద్రోహం చేశారో ఇప్పటికైనా కేసీఆర్ తెలుసుకోవాలని సూచించారు. 3,650 రోజులు అధికారంలో ఉండి ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదు? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 70 రోజుల్లో 25 వేల ఉద్యోగాల నియామకాలు చేపట్టామని.. ఇది మీ కళ్లకు కనిపించడం లేదా? అని రేవంత్‌రెడ్డి అడిగారు. బీఆర్ఎస్ పాలనలో తండాలు, మారుమూల ప్రాంతాల్లో ఉన్న 6,450 సింగిల్ టీచర్ పాఠశాలలు మూసేశారని తెలిపారు. పేదలకు విద్యను దూరం చేయాలనే కుట్రతోనే గత ప్రభుత్వం పాఠశాలలు మూసేసిందని ఆరోపించారు. త్వరలో మెగా డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టి పేదలకు విద్య అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే గురుకుల పాఠశాలలన్నీ ఒకే గొడుకు కిందకు తీసుకొస్తామని ప్రకటించారు. 20 ఎకరాల్లో ఒకే క్యాంపస్‌లో అన్ని రకాల గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. కొడంగల్‌లో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపడుతున్నామని.. ఈ మోడల్‌ను అన్ని నియోజకవర్గాల్లో ఆచరణలోకి తీసుకొస్తామని వెల్లడించారు. అన్ని నియోజకవర్గాల్లో దీనికి కావాల్సిన స్థలాలను సేకరించాలని అధికారులకు ఆదేశిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ శాసన మండలి చైర్మన్ నేతి విద్యాసాగర్

మాడుగుల పల్లి మండలంలోనిఇందుగుల గ్రామానికి చెందిన జిల్లాకాంగ్రేస్ కమిటీ ఉపాధ్య క్షులు మునుగోటి యాదగిరి మాతృ మూర్తి మునుగోటి మల్లమ్మ(65)గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ గురువారం ఉదయం 8 :00 గంటలకు మృతిచెందడం జరిగింది. విషయం తెలుసుకున్న తెలంగాణ శాసన మండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్, జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్, తిప్పర్తి జెడ్పిటిసి పాశం రాంరెడ్డి, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అల్లుడు పందిరి చందు, తిప్పర్తి పిఏసిఎస్ చైర్మన్ పాశం సంపత్ రెడ్డి మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్ ఆగా మోత్కూర్ మాజీ ఎంపీటీసీ అవిరేండ్ల నర్సయ్య వల్లపు దాసు సైదులు తదితరులు ఇందుగుల గ్రామంలో మునుగోటియాదగిరి స్వగృహంలో మునుగోటి మల్లమ్మ భౌతికకాయాన్ని సందర్శించి పార్ధివదేహంపై పూలమా లు వేసి నివాళ్ళర్పించారు. అనంత రం మునుగోటి యాదయ్య, కుటుంబ సభ్యులను ను పరమర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.



# కాళేశ్వరంపై అసెంబ్లీలో కాగ్ నివేదిక.. వెలుగులోకి షాకింగ్ నిజాలు

అసెంబ్లీలో కాగ్ నివేదికను డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క గురువారం ప్రవేశపెట్టారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కాగ్ రిపోర్టులో పలు సంచలన విషయాలను కాగ్ వెల్లడించింది. 'కాళేశ్వరం వ్యయం భారీగా పెరిగినప్పటికీ ప్రయోజనాల్లో అదనపు పెరుగుదుల లేదు. విద్యుత్ వినియోగానికి ఏటా రూ.3,555 అదనపు వ్యయం పెరిగింది. రీ ఇంజినీరింగ్, మార్పుల వల్ల అప్పటికే చేసిన కొన్ని పనులు నిరర్థకం అయ్యాయి. రీ ఇంజినీరింగ్ మార్పుల వల్ల రూ.765 కోట్ల నష్టం వాటిల్లింది. పనుల అప్పగింతలో నీటి పారుదల శాఖ అనుచిత తొందరపాటు ప్రదర్శించింది.

డీపీఆర్ ఆమోదానికి ముందే రూ.25 కోట్ల విలువైన 17 పనులు అప్పగించారు. డీపీఆర్ ఆమోదం తర్వాత కూడా ప్రాజెక్టు పనులు మార్పులు చేశారు. అవసరం లేకున్నా కాళేశ్వరం మూడో టీఎంసీ పనులు చేపట్టారు. అదనపు టీఎంసీ వల్ల రూ.25వేల కోట్ల అదనపు వ్యయం అయింది. సాగునీటిపై మూలధనం వ్యయం ఒక్కో ఎకరానికి రూ.6.42 లక్షలు అవుతుంది. ప్రాజెక్టు ప్రయోజన వ్యయ నిష్పత్తి 1.51గా అంచనా వేశారు. ప్రాజెక్టు ప్రయోజన, వ్యయ నిష్పత్తి 0.75గా తేలుతోంది. ప్రాజెక్టు ప్రయోజన, వ్యయ నిష్పత్తి మరింత తగ్గే అవకాశముంది. లోతైన భూకంప సంబంధిత అధ్యయనాలు చేయకుండానే మల్లన్న సాగర్ నిర్మించారని' కాగ్ పేర్కొంది. కాగా తాజా కాగ్ రిపోర్టుతో గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం మరిన్ని చిక్కుల్లో పడినట్లయింది.....?




మొదటిపేజీ తరువాయి

# ఇండియా కూటమికి మరో ఎదురుదెబ్బ

## జమ్మూ కాశ్మీర్ లోనూ చేజారిన మిత్రపక్షం!!

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి ఏర్పాటైన విషయం తెలిసిందే. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ ఒక్కొక్క పార్టీ కూటమి నుంచి వైదొలుగుతున్నాయి. ఇప్పటికే కూటమిలో ప్రధాన పార్టీలు కీలక సమావేశాలకు డుమ్మా కొడుతున్నాయి. ఇటీవల మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి మనువడు కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇస్తూ బీజేపీలో చేరారు. ఆయన దారిలో పలువురు కీలక నేతలు బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారు. ఇక ఆమ్ ఆద్మీ కూడా కూటమిని విస్మరించి లోక్ సభ ఎన్నికలపై గురి పెట్టింది. తాజాగా కూటమికి మరో మరో ఎదురుదెబ్బ తగిలింది. నేషనల్ కాన్ఫరెన్స్ రాబోయే ఎన్నికల్లో ఒంటరిగా వెళ్లాలని తన నిర్ణయాన్ని ప్రకటించింది. ఇతర రాజకీయ పార్టీలతో పొత్తు పెట్టుకోకుండా నేషనల్ కాన్ఫరెన్స్ తన మెరిట్‌తో ఎన్నికల్లో పోటీ చేస్తుందని పార్టీ నేత ఫరూక్ అబ్దుల్లా స్పష్టం చేశారు. "సీట్ల భాగస్వామ్యానికి సంబంధించినంతవరకు, నేషనల్ కాన్ఫరెన్స్ తన సొంత బలంతో ఎన్నికల్లో పోటీ చేస్తుందని స్పష్టం చేయాలనుకుంటున్నాను. దాని గురించి రెండు అభిప్రాయాలు లేవు. ఇకపై దీనిపై ఎలాంటి ప్రశ్నలు ఉండకూడదు" అని %వీతీ% అబ్దుల్లా ఈ సందర్భంగా స్పందించారు. మూడు సార్లు మాజీ జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి, భారతదేశ కూటమికి బలమైన వోటర్. ప్రతిపక్ష కూటమి అయిన ఇండియాకు అన్ని సమావేశాలకు హాజరయ్యారు. అబ్దుల్లా తన పార్టీ ఈ ఆకస్మిక నిర్ణయం ఎందుకు తీసుకుందో వివరించలేదు. "ఈ కూటమిపై ఇకపై ఎలాంటి ప్రశ్నలు ఉండకూడదు" అని మిస్టర్ అబ్దుల్లా అన్నారు. గత నెలలో మిస్టర్ అబ్దుల్లా ఇండియా కూటమి సీట్ల షేరింగ్ ఏర్పాట్లపై ఏకాభిప్రాయం లేకపోవడం గురించి ఆందోళన వ్యక్తం చేశారు. మాజీ కేంద్ర మంత్రి కపిల్ సిబల్ యొక్క యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ మిస్టర్ అబ్దుల్లా ఒక ఒప్పందానికి రావాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. "మనం దేశాన్ని రక్షించాలంటే, మనం విభేదాలను మరచిపోయి దేశం గురించి ఆలోచించాలి" అని పేర్కొన్నాడు. జమ్మూ కాశ్మీర్ క్రికెట్ అసోసియేషన్‌లో జరిగిన ఆర్థిక అవకతవకలకు సంబంధించి ఇటీవలే ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (%జుణ%) అబ్దుల్లాకు సమన్లు ??జారీ చేసింది. సంబంధం లేని పార్టీల వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు బదిలీ చేయడం, అసోసియేషన్ ఖాతాల నుండి వివరించలేని నగదు ఉపసంహరణల ద్వారా నిధులను స్వాహా చేశారనే ఆరోపణలున్నాయి. అయితే %వీతీ% అబ్దుల్లా సమన్లను దాటవేశారు.

# క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ

## బషీరాబాద్ బిసి సంఘం మండల అధ్యక్షులు..నరేందర్ ముదిరాజ్...



**జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 15:**

రెడ్డి ఘనపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన సందర్భంగా క్రికెట్ క్రీడాకారులకు టీషర్ట్స్ ను బషీరాబాద్ మండల బిసి సంఘం అధ్యక్షులు నరేందర్ ముదిరాజ్ వారికి టీ షర్ట్స్ పంపిణీ చేయడం జరిగింది.యువకులు క్రీడలతో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొనడం జరిగింది.వెంకట్ రెడ్డి, %చీ%. దస్తప్ప, సుదర్శన్,భసంత్, %చీ%.అశోక్, నారాయణరెడ్డి,మంగలి వెంకటప్ప, %వీ%.గోవింద్, అల్తాఫ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

# సేవలాల్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



**జనవాహిని న్యూస్ బషీరాబాద్ మండల ప్రతినిధి ఫిబ్రవరి 15:**

బషీరాబాద్ మండల కేంద్రము లో శ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతిని బంజార సోదరీ,సోదరుల తో కలిసి తాండూర్ శాసన సభ్యులు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి గురువారం నాడు జరుపుకోవడం జరిగింది.అలాగే నూతన విగ్రహావిష్కరణ కూడా చేయడం జరిగింది. అలాగే నూతన భవనం ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు.నేటి యువత శ్రీ సంత్ సేవలాల్ ఆదర్శంగా,మార్గదర్శకంగా తీసుకోవాలని అన్నారు. వచ్చే సంవత్సరం మనమంతా కలిసి నూతన భవనంలో జయంతి వేడుకలు జరుపుకుందామని అన్నారు. 10లక్షల రూపాయలు కాకుండా ఇంకా అదనంగా 40 లక్షల రూపాయలు మంజూరు చేసేలా చూస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బంజారా సోదరులు పాల్గొన్నారు.

# మహమ్మదాబాద్ పోలీస్ స్టేషన్ లో కొలువుదీరిన ఎస్ఐ శేఖర్ రెడ్డి




**జన వాహిని న్యూస్ (ప్రతినిధి) ఫిబ్రవరి 15**

మహమ్మదాబాద్ మండలంలో కొత్తగా వచ్చిన %వా×% శేఖర్ రెడ్డి నీ సన్మానం చేసినా %బూజజ% ఆర్గనైజేషన్ సెక్రటరీ ఈ.రాములు మాజీ యంపిపి శాంతిరంగ్య ఉమ్మడి గండీడ్ మండలం, మాజీ కో ఆప్షన్ నెంబర్ రహీం , మాజీ యంపిటిసి రాధికవేణు గౌడ్, %ంఎ జవశ్రీశ్రీ% అధ్యక్షుడు నాగన్న,మీ సేవ కేంద్రం సంతోష్, శాలువాతో సన్మానించి గౌరవప్రదంగా కలుసుకున్నారు

# ఎందరో అభాగ్యులకు మార్గదర్శకుడు

## - సంత్ సేవాలాల్ మహారాజ్ ఆరాధ్య దైవం



**తాండూర్ ఫిబ్రవరి 15 జనవాహిని న్యూస్ :**- ఎందరో అభాగ్యులకు మార్గ నిర్దేశం చేసిన గొప్ప మహానుభావుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని రాష్ట్ర వీరశైవలింగాయత్-లింగబలిజ సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు ఉదయ శంకర్ పటేల్, కార్యదర్శి ఎ.చెన్ బసప్ప, ఉపాధ్యక్షులు,కోటం సిద్ధి లింగం గుర్తు చేశారు. గురువారం రోజు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని తాండూరు పట్టణంలోని శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎందరో అనగారిన గిరిజన గిరిజనేతెర ప్రజలను చైతన్యపరిచిన మహనీయుడు అన్నారు.

# సమ్మె నేపథ్యంలో తగిన ఏర్పాట్లు చేయాలి

**పెద్దపల్లి:రామగిరిబీ(జనవాహిని స్టాఫ్ రిపోర్టర్ రమేష్)**

విధులకు హాజరయ్యే ఉద్యోగులకు ఆటంకం కలగకుండా చూడాలి -జి.యం.లు

ఈ నెల 16 వ తేదీన కార్మిక సంఘాలు పిలుపునిచ్చిన ఒక్క రోజు దేశవ్యాప్త టోకెన్ సమ్మె నేపథ్యంలో జి.యం. కార్యాలయంలో ఈ రోజు వివిధ గనులు విభాగాల అధిపతులు, అధికారులతో అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ కె.వెంకటేశ్వర్లు, రామగుండం-3 ఏరియా ఇంఛార్జి జనరల్ మేనేజర్ శ్రీ ఎన్. రాధాకృష్ణ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏరియా సెక్యూరిటీ విభాగం మరియు పోలీస్ సిబ్బంది వారి సహకారంతో విధులకు హాజరు అయ్యే ఉద్యోగులకు ఎలాంటి ఆటంకం కలగకుండా చూడాలని, తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు.అదేవిధంగా సంబంధిత గని, విభాగాలకు సంబంధించిన సూపర్వైజర్లు మరియు వివిధ కార్మిక సంఘ నాయకులతో మాట్లాడి ఉద్యోగులకు సమ్మె వలన కలిగే నష్టాల గురించి అవగాహన కల్పించి ఉద్యోగులు విధులకు హాజరయ్యే విధంగా చూడాలన్నారు.ఒక్కరోజు సమ్మె చేస్తే సంస్థ నష్ట పోయే ఉత్పత్తి విలువ సుమారు రూ.85 కోట్లు ఉంటుందని, అలాగే కార్మికులు సుమారు రూ.18 కోట్ల వేతనాలు కోల్పోతారని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 2022-23 లో 67.14 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి, 66.69 మిలియన్ టన్నుల బొగ్గు రవాణా జరిపి రూ.2,222.46 కోట్ల రూపాయల లాభాలను ఆర్జించామని మరియు ఆ లాభాల నుండి లాభాల బోనస్, పి.ఎల్.ఆర్. బోనస్ లు



ఉద్యోగులకు చెల్లించడంతో పాటు వివిధ సంక్షేమ పథకాలను కూడా అమలుచేయడం జరుగుతున్నది తెలియజేశారు. అదే విధముగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు మనం 59.13 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించామని, మిగిలిన 47 రోజులలో నిర్దేశించిన లక్ష్య సాధనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమం లో ఏరియా ఇంజినీర్ పీ. ఎలీషా, ఎస్. వో. టు.జీ.ఎం జీ. రఘు పతి, ఫైనాన్స్ ఏ.జీ.ఎం పీ.శ్రీనివాసులు, డి .జీ.ఎం. ఐ ఈ డి కే.చంద్ర శేఖర్,సివిల్ డి.జీ.ఎం పద్మరాజు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇ. లక్ష్మి నారాయణ, ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఆర్. శ్రీనివాస్,ఎం. నాగరాజు లతో పాటు వివిధ గనుల అధికారులు, సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ లో చేరిన నీలం మధు ముదిరాజ్

## -కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఏఐసీసీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపా దాస్ మున్షి



**పటాన్చెరు ఫిబ్రవరి 15 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)**

పటాన్చెరు ఎన్ ఎం ఆర్ వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్ ఈరోజు కాంగ్రెస్ పార్టీ లో చేరటం జరిగింది ఆయన మాట్లాడుతూపార్టీ బలోపేతం కోసం కృషి చేస్తా..ఇందిరమ్మ స్ఫూర్తితో పాలన లో సామాన్యులకు న్యాయంప్రజా పాలనలో నా వంతు పాత్ర నిర్వర్తిస్తా : నీలం మధు ముదిరాజ్..ఎన్ ఎం అర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు యువనేత నీలం మధు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ లో చేరారు. గాంధీభవన్ లో జరిగిన కార్యక్రమంలో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి కాంగ్రెస్ కండువా కప్పి నీలం మధు ను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. గాంధీ భవన్ కి బయలుదేరి ముందు చిట్కుల్ లోని మల్లికార్జున స్వామి దేవాలయంలో నీలం మధు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలతో వందలాదికారులతో గాంధీభవన్ కు బయలుదేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన అనంతరం నీలం మధు ముదిరాజ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేయడానికి అవకాశం కల్పించిన అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలందరికీ సంక్షేమ%శీ% అందించే దిశగా ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తూ హామీల అమలుకి కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ పాలన అందిస్తామని భరోసా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అదే దిశగా ముందుకు సాగుతూ ప్రజలందరికీ న్యాయం చేస్తుందని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పాలనలో తాను సైతం భాగస్వామ్యం కావాలని నిర్ణయించుకొని కాంగ్రెస్ పార్టీలో చేరానని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీలో పనిచేసే అవకాశం కల్పించిన కాంగ్రెస్ అధినాయకత్వం ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తూ అందరితో కలుపుగోలుగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. తనకు కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ఏఐసీసీ అధినాయకత్వంతో పాటు రాష్ట్ర నాయకత్వానికి మరియు సహకరించిన నాయకులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# జిన్నారం గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న సేవలు గుర్తించి ఘనంగా సన్మానం



**పటాన్చెరు ఫిబ్రవరి 15 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)**

సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలోఈరోజు జిన్నారం గ్రామపంచాయతీ పరిశుద్ధ కార్యక్రమం కొరకు కష్టపడినటువంటి గ్రామ మున్సిపాలిటీ సేవకులకు స్పెషల్ డ్రైవ్ సానిటైజేషన్ కార్యక్రమం లో ఘనంగా సన్మానించడం జరిగింది... జిన్నారం గ్రామంలో ప్రతి వాడ ప్రతి గల్లీ ప్రతిరోడు ప్రతి ఇంటిదగ్గర ఎటువంటి ఇబ్బంది లేకుండా పారిశుభ్రత పాటించాలని గ్రామ ప్రజలకు మరియు సిబ్బందికి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిన్నారం గ్రామ సెక్రెటరీ లక్ష్మీకాంత్ రెడ్డి కాంగ్రెస్ యువ నాయకులు కోరబోయిన నరేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏనగండ్ల నరేందర్ గౌడ్ మరియు గ్రామ పెద్దలు ప్రతాప్ రెడ్డి కోటేష్ గౌడ్ పల్నాటి భాస్కర్ మల్లేష్ యాదవ్ పాల్గొనడం తదితరులు పాల్గొనడం జరిగింది

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో నీలం మధు ముదిరాజ్ భేటీ..



పటాన్చెరు ఫిబ్రవరి 15 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

కాంగ్రెస్ పార్టీలో చేరిన నీలం మధు ముదిరాజ్ సిఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. తెలంగాణ అసెంబ్లీలో రేవంత్ రెడ్డి ని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి వారి ప్రతిమను అందించి పూలబుకే ఇచ్చి ఘనంగా సత్కరించారు. నీలం మధు చేరికను రేవంత్ రెడ్డి గారు స్వాగతించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం నీలం మధు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తూ అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ అధినాయకత్వం ఆదేశాలకు అనుగుణంగా సైనికునిగా పనిచేస్తూ పార్టీ అభ్యున్నతికి పాటుపడతామని స్పష్టం చేశారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మెదక్ పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా ఎగరవేసి రాహుల్ గాంధీ కి బహుమానంగా ఇస్తామని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఏఐసీసీ సెక్రటరీ రోహిత్ చౌదరి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి రోహిన్ రెడ్డి రఘువీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజాపోరు యాత్రను విజయవంతం చేద్దాం.

**-- ఈ నెల 21 నుంచి 29 వరకు.**

**- నియోజకవర్గం వ్యాప్తంగా 50 సమావేశాలు.**



నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 15. జనవాహిణి న్యూస్.

రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ చేపడుతున్న ప్రజా పోరు యాత్రను విజయవంతం చేద్దామని నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు పిలుపునిచ్చారు. రాష్ట్ర బీజేపీ పార్టీ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి,నంద్యాల జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు బైరెడ్డి శబరి,నంద్యాల బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ అభిరుచి మధు సూచనల మేరకు పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ ప్రారంభించిన ప్రజా పోరు కార్యక్రమాన్ని పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో విజయవంతం చేయాలని కోరారు. ఈ నెల 21 నుంచి ప్రారంభించి 29వ తేదీ ముగుస్తుందని అన్నారు. నియోజకవర్గంలో 50 సమావేశాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రచార రథం ద్వారా కేంద్రప్రభుత్వం పథకాలు వివరించాలని అన్నారు. ప్రజా పోరు కార్యక్రమం రూట్ మ్యాప్,కార్యకర్తల అభిప్రాయం,నంద్యాల అసెంబ్లీ పరదిలో ప్రధాన సమస్యలు కరపత్రాల ద్వారా రూపకల్పనపై సమావేశంలో చర్చించారు. బీజేపీ ముఖ్యనాయకులు,కార్యకర్తలు ప్రజా పోరు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కసెట్టీ కృష్ణ మూర్తి,చంద్ర శేఖర్,మేడా మురళీధర్,రామకృష్ణా రెడ్డి,స్వాతి రాయల్,ఉపేంద్ర రెడ్డి,లక్ష్మి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా కబడ్డీ జట్టుకు జెర్సీ మరియు షూస్ స్పాన్సర్ చేసిన : కాట శ్రీనివాస్ గౌడ్



పటాన్చెరు ఫిబ్రవరి 15 (జనవాహిని న్యూస్ ప్రతినిధి)బీ సంగారెడ్డి జిల్లా సూర్యాపేట జిల్లాలోని చింతలపాలెం గ్రామంలో ఈనెల ఫిబ్రవరి 16 నుంచి 19 వరకు జరగబోయే 33వ సబ్ జూనియర్ రాష్ట్ర కబడ్డీ పోటీలకు సంగారెడ్డి జిల్లా కబడ్డీ జట్టుకు జెర్సీ మరియు షూస్ స్పాన్సర్ చేసిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఈరోజు ముత్తంగి గ్రామంలోని క్రీడా ప్రాంగణంలో కబడ్డీ జట్టుకు జెర్సీ మరియు షూస్ అందజేసిన కాట శ్రీనివాస్ గౌడ్ సతీమణి, సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ ముక్తార్ జానీ, సెక్రటరీ అనంతరెడ్డి, ఎల్లయ్య, నరేందర్, శ్రీనివాస్ గౌడ్, శివయ్య, విఠల్, ఎంపిటిసి గోపాల్, సందీప్ యాదవ్, భుజంగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నారం బీఆర్ఎస్ ఎంపీటీసీ లక్ష్మీ కాంగ్రెస్ పార్టీలో చేరిక



పటాన్ చెరు కాంగ్రెస్ ఇంఛార్జి: కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్చెరు ఫిబ్రవరి 15 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)బీ సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండల పరిధిలోనిఅన్నారం ఎంపీటీసీ -1 లక్ష్మీ, కుమారుడు బాలకిషన్, నాయకులు మెడిపల్లి పాపయ్య, బేగరి యాదగిరి, డప్పు శ్రీనివాస్ ఈరోజు బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ కాంగ్రెస్ పార్టీలో చేయటం జరిగింది పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో పార్టీ లో చేరారు ఈ కార్యక్రమంలో గుమ్మడిదల కాంగ్రెస్ నాయకులు జిన్నారం మండల కాంగ్రెస్ నాయకులు బొల్లారం కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్

**- రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి**



పటాన్ చెరు ఫిబ్రవరి 15 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో బంజారా భవన్ లో సేవాలాల్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..దేశంలో ఉన్న గిరిజనులను ఒక తాటికి తీసుకొచ్చి వారి అభ్యున్నతకి ఎనలేని కృషి చేసిన మహనీయుడు సేవాలాల్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు లక్కన్ సింగ్, ఉద్యానంద్, ఉమాకాంత్, సునీల్ సింగ్, జితేందర్ యాదవ్, సతీష్ సింగ్, ధర్మేందర్ యాదవ్, శ్రీరామ్ తివారీ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలో పాల్గొన్న - కాట సుధా శ్రీనివాస్ గౌడ్



పటాన్చెరు ఫిబ్రవరి 15 (జన వాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్)

అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ శివాలయం గోశాల వద్ద ఘనంగా నిర్వహించిన శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్ పూర్ 15వ వార్డ్ కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు శ్రీలత, కౌన్సిలర్ మున్నా, ట్రెజరర్ సుధాకర్ యాదవ్, జనరల్ సెక్రెటరీలు రమేష్ యాదవ్, మహేష్, నాయకులు విజయ్, ఈశ్వర్ రెడ్డి, లక్ష్మీకాంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగవైభవంగా సుబ్రహ్మణ్యేశ్వరుని కళ్యాణోత్సవం



కొత్తూరు. ఫిబ్రవరి 15. జనవాహిణి న్యూస్.

ప్రముఖ శైవక్షేత్రం లక్షలాదిమంది భక్తుల ఆరాధ్యదైవమైన పాణ్యం మండలం, ఎస్.కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి కళ్యాణోత్సవం అంగరంగవైభవంగా గురువారం నిర్వహించారు. మాఘమాస శుద్ధషష్ఠి సుబ్రమణ్యేశ్వర స్వామి జన్మదినం పురస్కరించుకొని ఆలయ ఈవో యం.రామక్రిష్ణ ఆధ్వర్యంలో వేదపండితులు, ప్రధాన అర్చకులు వీరయ్యస్వామి, నారాయణస్వామి, సురేష్ శర్మ, సుబ్బయ్యశర్మ, రోహిత్ శర్మ, క్రిష్టయ్యస్వామి వారు ప్రాత:కాలమున స్వామివారికి 108 లీటర్ల తో పాలాభిషేకం, అర్చనలు పలు విశేష పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీవల్లి దేవసేన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి కళ్యాణ వేదికకు చేర్చి భాజా భజంత్రీలు మధ్య అంగరంగ వైభవంగా కన్నులపండుగగా కళ్యాణోత్సవం నిర్వహించారు. శ్రీ స్వామివారి ఆలయమును విద్యుత్ దీపాలంకరణ, పూలాలంకరణ ఆకర్షనీయంగా ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాలనుండి కళ్యాణం తిలకించుటకై వచ్చిన భర్తలందరికి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నందివర్గం ఎస్సై.తిరుపాలు, పాణ్యం ఏఎస్ఐ రఫీ, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ వెంకటరమణ, నందివర్గం ఏపీజీబీ మేనేజర్ సుజిత్, గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో తిలకించారు.

# గాన్ చలో పల్లెకి పోదాం అభియాన్ కార్యక్రమం

## -బిజెపి జిన్నారం మండల అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి



పటాన్చెరు ఫిబ్రవరి 15 (జనవాహిని న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్) సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల పరిధిలోని నల్తూర్ గ్రామంలో బిజెపి మండల అధ్యక్షులు జగన్ రెడ్డి ఆధ్వర్యంలోబిజెపి రాష్ట్ర అధ్యక్షులు మరియు కేంద్ర మంత్రివర్యులు జి కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు గావ్ చలో అభయాన్ కార్యక్రమంలో భాగంగా నల్తూరులో చాయిపే చర్చ ప్రధానమంత్రి మోడీ కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న నిధులను వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిన్నారం బిజెపి మండల అధ్యక్షులు జగన్ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు రాజిరెడ్డి గడ్డపోతారు వార్డ్ మెంబర్ శంకర్ పద్మారావు భవాని శ్రీనివాస్ బండి వెంకటేష్ రాజబాబు నాగరాజ్ సీతారాజు వికాస్ ప్రవీణ్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# జనవాహిని తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 15 (జన వాహిని న్యూస్ బ్యూరో శ్రీనివాస్)ఓ బీ ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలాన్ హనుమంత్ రెడ్డి చేతుల మీదుగా జన వాహిని తెలుగు దినపత్రిక క్యాలండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జన వాహిని దినపత్రిక చైర్మన్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని ఘనంగా క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ పత్రిక సంస్థ ద్వారా ప్రతి ఒక్కరికి సమాచారాన్ని అందిస్తున్న ఎన్నో అడ్డంకులు ఉన్న ప్రతిక్షణం ప్రజల కోసం పోరాడుతున్న పత్రిక సంస్థలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు నిరంతరం ప్రజా పక్షాన పోరాడుతున్న పత్రిక సంస్థ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు నా తోటి క్యాలెండర్ ఆవిష్కరణ చేయించిన పత్రిక చైర్మన్ మరియు జర్నలిస్టుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు


# గిరిజనులకు మార్గ దర్శకుడు సేవాలాల్ మహారాజ్

## - ఘనంగా జయంతి వేడుకలు



తాండూర్ ఫిబ్రవరి 15 జనవాహిని న్యూస్ :- బంజారాల హక్కుల కోసం పోరాటం చేసి ఎందరినో చైతన్యపరిచిన మహనీయుడు సేవలాల్ మహారాజ్ అని గోరు బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాథోడ్ ప్రకాష్ గుర్తు చేశారు. బంజారలు ఆరాధ్య దైవంగా భావించే సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి దర్శించుకున్నారు. వికారాబాద్ జిల్లా యాలాల మండలం రేళ్ళగడ్డ తండాలో సేవాలాల్ మహారాజ్ ఆలయం నిర్మించేందుకు తాండవాసులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. బంజారాల కమ్యూనిటీ అందరూ కూడ కలిసి ఉండాలన్నదే సేవాలాల్ మహారాజ్ ఆశయం అన్నారు. ఎందరో గిరిజనులకు మార్గదర్శకుడు ఆరాధ్య దైవం అని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండ వాసులు తుల్జారాం,ఎం .రఘు, ఎన్ .తులజా,ఎం .రాజు,ఎన్ .రాజు,ఎన్ .శివ,ఎన్ .సురేష్, ఎం శివ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్





## -బంజార భవన్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

## -ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు

తాండూరు ఫిబ్రవరి 15 జనవాహిని న్యూస్ :- గిరిజనుల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ అని తాండూరి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి గుర్తు చేశారు.కేవలం గిరిజనుల కోసమే కాకుండా ఎందరో అనగానే వర్గాల కోసం మరిది నిర్దేశం చేశారని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సూచించారు.తాండూరు పట్టణంలోని శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ హాస్పిటల్, వద్ద గల సంతు సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తాండూరు మండలం అంతారం గ్రామ శివారులో నిర్మించే బంజార భవనానికి తాండూర్ ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... గిరిజనుల అభివృద్ధికి, సంస్కృతి, సాంప్రదాయాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధిక ప్రాథమిక ఇస్తానన్నారు. సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు అధికారికంగా తెలంగాణ రాష్ట్రంలో తప్ప దేశంలో ఇంకెక్కడా జరపడం లేదంటే ఇది మన రాష్ట్ర గొప్పతనమన్నారు. తాండూరులో అన్ని కులాలు, మతాలు, సమానంగా గౌరవిస్తూ సాంప్రదాయాలు, ఆచారాలను కాపాడుతున్నారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో భూకైలాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు వాసు పవర్ నాయక్,తదితరులు ఉన్నారు.

# ఆమ్మో... కుక్కలు ..!!



హైదరాబాద్ మహానగరంలో అతిపెద్ద సమస్యలలో కుక్కల సమస్య ఒకటి. ఏ రోడ్డు చూసిన కుక్కలతో నిండిపోతున్నాయి. ఇటీవల అంబర్ పేటలో కుక్కలు చిన్న పిల్లాడిపై దాడి చేసి చంపేసిన విషయం తెలిసినదే, ఆ సమయంలో ప్రభుత్వం వైఖరి కూడా చూసాం. అయితే ఇప్పుడు ఈ కుక్కలు ప్రజలకు పెద్ద తలనొప్పిగా తయారవుతున్నాయి, ప్రతీ రోడ్డులో బండ్ల మీద వెళ్తున్నవారిని తరుముతూ ప్రమాదాలకు గురి చేస్తున్నాయ్, ఆ సమయంలో బైక్స్ స్కిడ్ అయ్యి ప్రాణాలకే ముప్పు వచ్చే ప్రమాదం లేకపోలేదు. మునిసిపాలిటీ వారికి ఎంత చెప్పినా కొన్ని చోట్ల వారు కూడా పట్టించుకుంటున్న దాఖలాలు లేవు. ఇంత జరుగుతున్నా జంతువులను హింసించకూడదు అంటున్న సంస్థలు మాత్రం నోరు మెదపడం లేదు. ఈ విషయమై ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్ళు తెరచి సత్వరం చర్యలు చేపట్టాలి, లేకపోతే ఇటీవల జరిగిన బాలుడి మరణం వంటి ఉదంతాలు చూడక తప్పదు. ముఖ్యంగా కుక్కల సంతతి పెరగకుండా ప్రభుత్వం అడుగులు వేస్తే ప్రజలకు శ్రేయస్కరం

# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఖమ్మంలో భారీమీటింగ్ మరియు కార్యాలయ ప్రారంభోత్సవం

## - నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ





జనవాహిని న్యూస్ :- ఫిబ్రవరి 15

ఖమ్మం జిల్లాలోని సఖీ జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఖమ్మం లోని టేకులపల్లి లో సఖీ జాతీయ మహిళా మండలి కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా ఖమ్మంలోని 27వ డివిజన్లో దండమూడి గిరిజ సఖి జాతీయ మహిళా మండలి మీటింగ్ ను వంద మంది మహిళలతో ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా సఖీ జాతీయ మహిళా మండలి నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ మాట్లాడుతూ సఖి జాతీయ మహిళా మండలి 29 రాష్ట్రాలలో అత్యంత వేగంగా దినదిన ప్రవర్తమానం చెందుతూ పోతున్నదని, అమెరికాలో కూడా దీని ప్రారంభించడం జరిగిందని తెలియజేశారు. ఆగస్టు 14 2023 లో ప్రారంభమైన సఖీ జాతీయ మహిళా మండలి ఈరోజు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 86 కుటుంబాలకు సేవా కార్యక్రమాలు చేసి పేద కుటుంబాలను ఆదుకోవడం జరిగిందని తెలియజేశారు. విద్యా, వైద్య ,ఆరోగ్య ,ఉపాధి కల్పన దిశగా సఖీ జాతీయ మహిళా మండలి కృషి చేస్తుందని తెలిపారు. అనాధ శరణాలయాల్లో, వృద్ధాశ్రమాలలో సఖీ జాతీయ మహిళా మండలి సేవా కార్యక్రమాలు చేస్తుందని, పేద కుటుంబాలను ఆదుకుంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ కన్వీనర్ కనగంటి నాగమణి, నేషనల్ ట్రెజరర్ రాయలసంధ్య, నేషనల్ కో- కన్వీనర్ దండమూడి గిరిజ, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ రాయల కృష్ణవేణి, నేషనల్ జాయింట్ సెక్రటరీ అనికా గౌరీ, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ కోయ శ్రీలత, నేషనల్ ప్రోగ్రామింగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కనక బండి విజయలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉషా, నేషనల్ అడ్వైజర్ ప్రేమ కుమార్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోటేశ్వరి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మహే స్వరపు మాధవి, స్టేట్ ప్రెసిడెంట్ సోమా కిరణ్మయి, స్టేట్ కోఆర్డినేటర్ షేక్ షకీనా, స్టేట్ కో కన్వీనర్ ఎస్ కే సోని, జిల్లా సెక్రెటరీ సున్నం దీప్తి, స్టేట్ జనరల్ సెక్రటరీ నేలవేణి , జిల్లా కోఆర్డినేటర్ దిశాల ఉమా, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్ నాగమణి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చాంద్ భీ, నాగమణి, ఉమా , నేషనల్ సోషల్ మీడియా కన్వీనర్ పొదిల పావని, కో కన్వీనర్ కనక బండి గాయత్రి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింధు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాజిదా లక్ష్మి తదితర మహిళా సోదరీమణులు పాల్గొన్నారు.